


RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు — జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

ప్రచురణ :తెలంగాణ , సంపాదకులు :చెరుకు ఉపేందర్ , మంగళవారం - 17 - సెప్టెంబర్ - 2024 ,
సంపుటి 02, సంచిక : 14, పేజీలు -4 వెల రూ.5/-

## నేటి నుంచి వందే మెట్రో పరుగులు..
# నమో భారత్‌గా పేరు మార్పు

360 కిలోమీటర్ల దూరాన్ని 5:45 గంటల్లోనే చేరుకుంటుంది

ఇకపై ఈ రైలును 'నమో భారత్ ర్యాపిడ్ రైలు' గా పిలువనున్నారు.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశంలోని ప్రధాన నగరాల మధ్య పరుగులు తీస్తున్నాయి




## నేడే సీఎం పదవికి రాజీనామా..
# గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన కేజ్రీవాల్




ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో పొలిటికల్ హీట్ నెల కొంది. మరో రెండు రోజుల్లో ఢిల్లీ సీఎం పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించిన విష యం తెలిసిందే. అయితే, ఆయన రేపే సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు సమాచారం. 'ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సెప్టెంబర్ 17, మంగళవారం తన పదవికి మిగతా..2లో

## డొనాల్డ్ ట్రంప్ సమీపంలో కాల్పులు..
# మరోసారి హత్యాయత్నం?

- రిపబ్లిక్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమీపంలో కాల్పులు జరిగాయి
- ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం
- ట్రంప్ క్షేమమేనని ఆయన భద్రత వ్యవహారాలు




# ఏపీ ప్రభుత్వానికి బిగ్ షాక్..
# వలంటీర్ల సంచలన ప్రకటన


వివరాలు 2లో..

- వలంటీర్ వ్యవస్థను కొనసాగించడం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది
- వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తారా? లేదా? అనే సందేహాలు గ్రామ వలంటీర్లలో నెలకొన్నాయి
- వలంటీర్ల గౌరవ వేతనాన్ని పంచాయతీ కార్యదర్శులు, కౌన్సిలర్లకు ఇవ్వాలని కోరడం దారుణం
- 2.60 లక్షల మంది వలంటీర్లు వీధి పోరాటాలకు దిగుతారని హెచ్చరిక

అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభు త్వం తీసుకొచ్చిన వలంటీర్ వ్యవ స్థపై చర్చలు జరుగు తున్నాయి.



## ఒకేరోజు 13,326 గ్రామసభలతో ప్రపంచ రికార్డుకెక్కిన ఏపీ

- ఆగస్టు 23న 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు
- గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు
- స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందన్న జనసేనాని
- హైదరాబాద్‌లోని పవన్ నివాసంలో ధృవపత్రాన్ని అందజేసిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 23న రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహించి కూటమి ప్రభుత్వం ప్రపంచ రికార్డుకెక్కింది.

2లో

# మీవి తిరోగమన నిర్ణయాలు...
# మళ్లీ మొదటికే తీసుకెళుతున్నారు

చంద్రబాబు, లోకేశ్ లపై జగన్ విమర్శనాస్త్రాలు

విద్యాసంస్కరణలను తుంగలో తొక్కుతున్నారని విమర్శలు

ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నారంటూ ట్వీట్



అమరావతి: వైసీపీ అధ్యక్షుడు జగన్ తాజాగా సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రభుత్వ స్కూళ్లలో సీబీఎస్ఈ విధానం రద్దుతో మీరు మరోసారి పేదల వ్యతిరేకి అని నిరూపించుకున్నారని చంద్రబాబుపై ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా మీరు, విద్యాశాఖ మంత్రిగా మీ కుమారుడు తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళుతున్నారని విమర్శించారు. మీ ఇళ్లలో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలనుకుంటారు కానీ, ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లల విషయంలో వివక్ష ఎ

## విశ్వాసం సన్నగిల్లుతోంది..
## సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ



- మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలి
- ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి
- విద్యార్థులకు ప్రతి నెల అందాల్సిన రూ.500 పాకెట్ మనీ వెంటనే చెల్లించాలి

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మిగతా..2లో

## మోడీ ప్రభుత్వానికి ఊత కర్రలుగా
# అటు టీడీపీ ఇటు జేడీయూ

### ఎన్డీఏకు టీడీపీ మద్దతు ఉప సంహరించాలా ?


అయితే కొన్ని పాలసీల విషయంలో మాత్రం బీజేపీ ససేమిరా అనే అంటున్న పెద్దలు

ఇక బీజేపీ విధానాలు ఎలా ఉన్నాయి అన్నది ఆ పార్టీ నేతలే తరచూ చెబుతూ ఉంటారు

బొత్స సత్యనారాయణ బీజేపీకి మద్దతు ఇస్తున్న టీడీపీ ఎందుకు డిమాండ్ చేయడం లేదని అంటున్నారు

2లో

అమరావతి: కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి రెండు ఊత కర్రలుగా అటు టీడీపీ ఇటు జేడీయూ ఉన్నాయి. ఈ రెండు పక్షాలలో బలమైన ఊతకర్రగా టీడీపీ ఉంది. టీడీపీ మీదనే బీజేపీ పెద్దలు ఎక్కువ నమ్మకం పెట్టుకుని ఉన్నారు. చంద్రబాబుకు ఉన్న ఏపీ అవ సరాలను తీర్చడంతో ఆయనను మచ్చిక చేసుకుని అయిదేళ్ళూ బండిని నడిపించాలని కూడా ఆలో చిస్తున్నారు. అయితే కొన్ని పాలసీల విషయంలో మాత్రం బీజేపీ పెద్దలు ససేమిరా అనే అంటున్నారు. అది ఈ రోజుకీ కొనసాగుతోంది. అందులో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది ఒకటి. మిగతా..2లో



అలా లాభ నష్టాలను చూడకుండా ప్రభుత్వం ముందుకు సాగాలని ప్రజా సంక్షేమమే విధానం కావాలన్నది ఆ పార్టీ పెద్దల ఆలోచన. అందుకే దశల వారీగా దేశంలోని పరిశ్రమలను అన్నింటినీ ప్రైవేట్ పరం చేయాలన్న పాలసీ ఉందని అంటారు. అందులో స్టీల్ ప్లాంట్ కూడా ఉంది. స్టీల్ ప్లాంట్ నష్టాలలో ఉంది. దానికి తిరిగి లాభాల బాట పట్టించాలి అంటే వేల కోట్ల ఖర్చు అన్నది కూడా ఉంది. అదే దానికి ప్రైవేట్ పరం చేస్తే పూచీ పేచీలు ఉండవని అంటున్నారు

## ప్రధాని మోదీని కలవడం సంతోషం కలిగించింది: సీఎం చంద్రబాబు




గుజరాత్ లోని గాంధీ నగర్ లో ప్రపంచ పునరుత్పాదక ఇంధన సదస్సు

హాజరైన ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు

ఇంధన రంగానికి అనుకూల వ్యూహాలు అవసరమన్న చంద్రబాబు

ఢిల్లీ : గుజరాత్ లోని గాంధీ నగర్ లో ఇవాళ 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ నిర్వహించారు.

# 2028లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మేమే..

ఫైనల్స్ 2028లో ఉన్నాయని ఆ ఫైనల్స్ లో విన్నర్ కూడా కాంగ్రెస్ పార్టీ అని ఆయన ధీమా వ్యక్తం

ప్రజల విశ్వాసానికి అనుగుణంగా తాము పనిచేస్తున్నాం

రైతు రుణ మాఫీ హామీని నిలబెట్టుకున్నాం

యువతతో పాటు మహిళలకు ఇతర వర్గాలకు న్యాయంచేశాం

### తెలంగాణాలో మళ్లీ గెలిచేది కాంగ్రెసే... ఇది సర్వే కాదు !



వివరాలు 2లో..

హైదరాబాద్ : తెలంగాణాలో రాష్ట్ర అవతరణ తరువాత పదేళ్ళకు కాంగ్రెస్ అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన సీఎం అయి తొమ్మిది నెలలు గడిచిపోయాయి. ఆయన పాలన ఎలా ఉంది అంటే బాగానే అన్న మాట ఉంది. అసంతృప్తి అయితే ప్రస్తుతానికి లేదు. అయితే అదే సమయంలో బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ కి ఇదే చివరి చాన్స్ అంటోంది. 2028లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మేమే గెలు స్తా మని చెబుతోంది. కానీ ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి మాత్రం 2023 లో జరిగిన ఎన్నికలు సెమీ ఫైనల్స్ అన్నారు. ఫైనల్స్ 2028లో ఉన్నాయని ఆ ఫైనల్స్ లో విన్నర్ కూడా కాంగ్రెస్ పార్టీ మిగతా..2లో

ఇక 2023లో అధికారం చేపట్టినా 2028లోనూ గెలుస్తుంది అని లెక్క చెప్పేశారు. అలాగే సెమీ ఫైనల్స్ గా 2023 ఎన్నికలను ఆయన పేర్కొనడం వెనక అర్థాలు ఉన్నాయని అంటున్నారు. ఆ ఎన్నికలో ఓడినా బీఆర్ఎస్ కి మరో చాన్స్ ఉంది. అదే ఫైనల్ బాటిల్ అన్న మాట. అలా చూస్తే 2028లో బీఆర్ఎస్ ని ఓడిస్తే ఇక కాంగ్రెస్ కి తెలంగాణాలో తిరుగు ఉండదని చెప్పారని అంటున్నారు. బీఆర్ ఎస్ ఆశల మీద అలా రేవంత్ రెడ్డి నీళ్ళు చల్లేశారు.

## సీఎం మమతా బెనర్జీ ఆఖరి ప్రయత్నం సఫలం..
## చర్చలకు వైద్యుల అంగీకారం



- సీఎం మమతా బెనర్జీ 5వ ప్రయత్నంలో చర్చలకు సమ్మతం తెలిపిన వైద్యులు
- పూర్తిగా వీడియోగ్రఫీ చేయాలని డిమాండ్
- సీఎస్ పంపిన మెయిల్‌కు స్పందించిన వెస్ట్ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్

ఢిల్లీ :కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్‌లో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారానికి

## ఉచిత ఇసుక సరఫరాపై ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం..
## ఖర్చుల భారాన్ని తగ్గించేలా..

2లో



- రాష్ట్రం అంతటా ఒకే రకమైన రవాణా ఛార్జీలను వసూలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను స్వల్పంగా తగ్గిస్తూ టారిఫ్ ను ఫిక్ చేస్తూ జీవో విడుదల చేసింది ప్రభుత్వం

అమరావతి : ఉచిత ఇసుక విధానంలో వినియోగదారులపై రవాణా ఖర్చుల భారాన్ని తగ్గించేలా

## డొనాల్డ్ ట్రంప్ సమీపంలో కాల్పులు..
# మరోసారి హత్యాయత్నం?

వాషింగ్టన్: అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. రిపబ్లిక్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమీపంలో కాల్పులు జరిగాయి. ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో ఉన్న తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తుపాకీతో సంచరించాడు. దీంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అతనిపై కాల్పులు జరిపారు. వెంటనే ట్రంప్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్టు సమాచారం. అయితే కాల్పుల ఘటన అనంతరం ట్రంప్ సురక్షితంగానే ఉన్నారని, ప్రస్తుతానికి ఇంతకన్నా వివరాలేవీ లేవని ఆయన ప్రచార బృందం అధికార ప్రతినిధి స్టీవెన్ చెంగ్ తెలిపారు. ట్రంప్ క్షేమమేనని ఆయన భద్రత వ్యవహారాలు చూసే సీక్రెట్ సర్వీస్ విభాగం కూడా ధ్రువీకరించింది. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకునే కాల్పులు జరిగాయా అనే కోణంలో విచారణ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు, అతని నుంచి ఏకే 47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారని న్యూయార్క్ పోస్ట్ వార్తా సంస్థ వెల్లడించింది. కాగా, ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా కాల్పుల శబ్దాలు వినిపించాయని పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే కాల్పులకు పాల్పడింది ఒక్కరా లేదా ఇద్దరా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని, వారి ఉద్దేశం ఏంటనే విషయం తెలియదని వెల్లడించాయి. ఘటన గురించి అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు అధికారులు నివేదించారు. ఘటనలో ఎవరికీ గాయాలు అయినట్టు కూడా సమాచారం లేదని స్థానిక పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌నకు సమీపంలోనే కాల్పులు జరిగాయని ఆయన కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ అన్నారు. పొదల్లో ఏకే 47 రైఫిల్ కూడా లభించిందని చెప్పారు. ప్రస్తుతం ట్రంప్ క్షేమంగా ఉన్నారని చెప్పారు. అనుమానితుడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ స్పందించారు. ట్రంప్ క్షేమంగా ఉన్నట్లు తమకు సమాచారం అందిందని, అమెరికాలో హింసకు తావులేదని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి అధ్యక్షుడు బైడెన్‌కు అధికారుల సమాచారం అందించారు. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు, సౌత్ కరోలినా సెనేటర్ లిండ్సే గ్రాహమ్ కాల్పులు ఘటనపై ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. తాను ట్రంప్‌తో మాట్లాడానని, తను క్షేమంగానే ఉన్నాడన్నారు. తాను చూసిన వక్తుల్లో ఆయన చాలా బలవంతుడన్నారు.

రెండు నెలల క్రితమే..

ట్రంప్ పై రెండు నెలల క్రితమే హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. జూలై 13న పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్ అనే వ్యక్తి సమీపంలోని గోడౌన్ మీదినుంచి ఆయనపై కాల్పులు జరిపాడు. దీంతో ఆయన కుడి చెవిని తాకుతూ తూటా దూసుకెళ్లింది. ట్రంప్ రక్తమోడుతూనే అమాంతం డయాస్ కిందకు ఒరిగి తనను తాను కాపాడుకున్నారు. నాటినుంచి ఆయనకు భద్రతను మరింత పెంచారు.

## నేటి నుంచి వందే మెట్రో పరుగులు..
# నమో భారత్‌గా పేరు మార్పు

ఢిల్లీ : కేంద్రంలోని మోదీ సర్కారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశంలోని ప్రధాన నగరాల మధ్య పరుగులు తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో మెట్రో నగరాల మధ్య రైలు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కేంద్రం వందే మెట్రో రైలును అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన వందే మెట్రో రైలు పట్టాలపై పరుగులు పెట్టేందుకు సిద్ధమైంది. దేశంలోనే తొలి వందే మెట్రో సర్వీసును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ప్రారంభించనున్నారు. గుజరాత్‌లో ఈ రైలు సేవలను మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో వందే భారత్ మెట్రో రైలు పేరు మారింది. ఇకపై ఈ రైలును 'నమో భారత్ ర్యాపిడ్ రైలు' గా పిలువనున్నారు. ఈ తొలి వందే మెట్రో సర్వీసు గుజరాత్‌లోని అహ్మదాబాద్- భుజ్ నగరాల మధ్య ఇవాళ మోదీ ప్రారంభించనున్నారు. ఈ వందే మెట్రో పూర్తిగా అన్‌రిజర్వ్‌డ్ ఎయిర్ కండీషన్ రైలు. మొత్తం 12 కోచ్‌లు ఉండే ఈ రైలులో 1150 మంది కూర్చుని, 2058 మంది నిల్చుని ప్రయాణం చేయొచ్చని పశ్చిమ రైల్వే పీఆర్ఓ ప్రదీప్ శర్మ వెల్లడించారు. అహ్మదాబాద్- భుజ్ మధ్య నడిచే ఈ రైలు 9 స్టేషన్లలో ఆగుతుందని తెలిపారు. 360 కిలోమీటర్ల దూరాన్ని 5:45 గంటల్లోనే చేరుకుంటుందని ఆయన చెప్పారు. గరిష్ఠంగా గంటకు110 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని పేర్కొన్నారు. ఈ వందే భారత్ మెట్రో రైళ్లలో నాలుగేసి బోగీలు ఒక యూనిట్‌గా ఉండనున్నాయి. ఒక రైల్లో కనీసం 12 బోగీలు ఉంటాయి. అయితే, ఆయా మార్గాల్లో రద్దీ ఆధారంగా వీటిని 16 కోచ్‌లకు విస్తరించే అవకాశం ఉంటుంది. ఇక ఈ రైలు కోచ్‌లను పంజాబ్ లోని కపుర్తలా లోని ఒక రైలు కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. మొదట్లో 50 రైళ్లను నిర్మిస్తామని, క్రమంగా వాటి సంఖ్యను 400కి పెంచనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## నేడే సీఎం పదవికి రాజీనామా..
## గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన కేజ్రీవాల

మొదటి పేజి తరువాయి

రాజీనామా చేసే అవకాశం ఉంది' అని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు తెలిపినట్లు ఇండియా టుడే నివేదించింది. ఇందుకోసం కేజ్రీ రేపు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అపాయింట్‌మెంట్ కోరినట్లు ఆప్ వర్గాలు తెలిపినట్లు సదరు నివేదిక పేర్కొంది. నేడు సాయంత్రం 4:30 గంటలకు ఎల్జీని కేజ్రీ కలిసే అవకాశం ఉంది. ఆ తర్వాత తన రాజీనామాను సమర్పించొచ్చని సదరు వర్గాలు తెలిపినట్లు ఇండియా టుడే వెల్లడించింది. ఇదిలా ఉండగా.. పార్టీ తదుపరి చర్యలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఆప్ సీనియర్ నాయకులు ఇవాళ సాయంత్రం సమావేశం కానున్నారు. కాగా, మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ అరెస్టైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత ఆదివారం ఆప్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. మరో రెండు రోజుల్లో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి తన స్థానాన్ని భర్తీ చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఢిల్లీ తదుపరి సీఎం ఎవరన్నదానిపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. ఇదే సమయంలో పలువురు నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. అందులో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు అతిశీ. కేజ్రీవాల్ జైల్లో ఉన్న సమయంలో అన్నీ తానై పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ బాధ్యతలను చక్కదిద్దారు. ప్రభుత్వంలోని మొత్తం 14 విభాగాలకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆమె.. కేబినెట్ మంత్రుల్లో అత్యధిక విభాగాలను కూడా చూస్తున్నారు. విద్య, ఆర్థికం, ప్రణాళిక, పీడబ్ల్యూడీ, వాటర్, పవర్, పౌర సంబంధాలు వంటి కీలక శాఖలను అతిశీ నిర్వహిస్తున్నారు. ఎడ్యుకేషన్‌పై వేసిన స్టాండింగ్ కమిటీకి ఆమె చైర్ పర్సన్‌గానూ పనిచేశారు.

## ఒకేరోజు 13,326 గ్రామసభలతో ప్రపంచ రికార్డుకెక్కిన ఏపీ

మొదటి పేజి తరువాయి

దీన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. సంబంధిత అధికారులు రికార్డు ధృవపత్రాన్ని తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. పంచాయతీరాజ్ మంత్రిగా జనసేనాని బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఈ ప్రపంచ రికార్డు నమోదు కావడం గమనార్హం.

చంద్రబాబుకు పవన్ కృతజ్ఞతలు

ఈ సందర్భంగా గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత నెల 23న 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించడంలో భాగస్వాములైన అధికారులు, స్థానిక సంస్థలు, ప్రతినిధులకు పవన్ అభినందనలు తెలిపారు. స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందని జనసేనాని తెలిపారు. హైదరాబాద్‌లోని పవన్ నివాసంలో సోమవారం ఉదయం వరల్డ్ రికార్డు యూనియన్ అధికారులు ఆయన చేతికి ధృవపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి కృష్ణతేజ కూడా పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వానికి బిగ్ షాక్..
# వలంటీర్ల సంచలన ప్రకటన

మొదటి పేజి తరువాయి




వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తారా? లేదా? అనే సందేహాలు గ్రామ వలంటీర్లలో నెలకొన్నాయి. వలంటీర్ వ్యవస్థను కొనసాగించడం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని కూటమి ప్రభుత్వం పదేపదే చెబుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వలంటీర్ల సేవలు ఎలా ఉపయోగించుకోవాలో కసరత్తు చేసి ఓ నిర్ణయం తీసుకుంటామని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే ఇటీవల వలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని టీడీపీ నేత చేసిన వ్యాఖ్యలపై వలంటీర్లు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వలంటీర్ వ్యవస్థను త్వరలోనే రద్దు చేయాలంటూ డిమాండ్లు వస్తుండడంతో వలంటీర్లు సంచలన ప్రకటన చేశారు. వలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలంటూ టీడీపీ నేత, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు %ఎదీ% రాజేంద్రప్రసాద్‌పై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఆయన ఉపసంహరించుకోవాలని, లేదంటే 2.60 లక్షల మంది వలంటీర్లు వీధి పోరాటాలకు దిగుతారని హెచ్చరించారు. వలంటీర్ల గౌరవ వేతనాన్ని పంచాయతీ కార్యదర్శులు, కౌన్సిలర్లకు ఇవ్వాలని కోరడం దారుణమని పేర్కొంది. తమని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 18వ తేదీ నుంచి జరగబోయే ఏపీ కేబినెట్ భేటీలో వలంటీర్ వ్యవస్థపై మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మోడీ ప్రభుత్వానికి ఊత కర్రలుగా అటు టీడీపీ ఇటు జేడీయూ

మొదటి పేజి తరువాయి

ఇది పాలసీ డెసిషన్ అని బీజేపీ పెద్దలు అంటున్నారు. ఒక్క స్టీల్ ప్లాంట్ విషయంలో మినహాయింపు ఇస్తే మిగిలిన లిస్ట్ లోని పబ్లిక్ సెక్టార్ పరిశ్రమలన్నీ రిలాక్సేషన్ కోరుతాయని అపుడు పాలసీయే ఉండదన్నది బీజేపీ పెద్దల ఆలోచన. ఇక బీజేపీ విధానాలు ఎలా ఉన్నాయి అన్నది ఆ పార్టీ నేతలే తరచూ చెబుతూ ఉంటారు. ప్రభుత్వం వ్యాపారం చేయకూడదు అన్నది వారి ఫిలాసఫీ. అలా లాభ నష్టాలను చూడకుండా ప్రభుత్వం ముందుకు సాగాలని ప్రజా సంక్షేమమే విధానం కావాలన్నది ఆ పార్టీ పెద్దల ఆలోచన. అందుకే దశల వారీగా దేశంలోని పరిశ్రమలను అన్నింటినీ ప్రైవేట్ పరం చేయాలన్న పాలసీ ఉందని అంటారు. అందులో స్టీల్ ప్లాంట్ కూడా ఉంది. స్టీల్ ప్లాంట్ నష్టాలలో ఉంది. దానికి తిరిగి లాభాల బాట పట్టించాలి అంటే వేల కోట్ల ఖర్చు అన్నది కూడా ఉంది. అదే దానికి ప్రైవేట్ పరం చేస్తే పూచీ పేచీలు ఉండవని అంటున్నారు అయితే ఇక్కడ మిగిలిన పరిశ్రమలకు స్టీల్ ప్లాంట్ కి తేడా ఏంటి అంటే మిగిలినవి ప్రభుత్వం అనుకుని పెట్టినవి. స్టీల్ ప్లాంట్ అలా కాదు ఏపీ మొత్తం కోరి మరీ సాధించుకున్నది. అందువల్లనే దీనికి ఆ ప్రత్యేకత ఉంది. కానీ పాలసీ విషయంలో సెంటిమెంట్లకు తావు లేదని బీజేపీ అంటోంది. ఈ రకమైన సంక్లిష్ట పరిస్థితులలో బీజేపీకి టీడీపీకి మధ్య



ఏమైనా విభేదాలు వస్తే ఇక్కడే రావచ్చు అని అంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం అయితే ప్రైవేటీకరణకు కట్టుబడి ఉందని అంటున్నారు. కాకపోతే దాని మీద ఏమైనా సవరణలకు మాట్లాడే చాన్స్ ఉందేమో కానీ మొదటి దానికి అయితే వీలే లేదు అని అంటున్నారు. మరి ఏపీ విషయంలో బీజేపీకి రాజకీయంగా కూటమిలో ఉండడం వల్ల లాభమే కలిగింది. స్టీల్ ప్లాంట్ సమస్య ఉన్నా కూడా నాలుగు ఎంపీ సీట్లు ఆ పార్టీ ఖాతాలోకి వచ్చాయి. దాంతో పాటు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఈ నేపథ్యంలో బీజేపీకి ఇది రాజకీయంగా దెబ్బ తీసే అంశం కాదని అర్థం అయింది. అందుకే దూకుడుగా వెళ్తోంది. కానీ టీడీపీకి మాత్రం అలా కాదు ఆ పార్టీకి ఉత్తరాంధ్ర కంచుకోట. విశాఖ అంటేనే పసుపు పార్టీకి జై కొట్టే నగరం. అలాంటి చోట స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేస్తే ఆ వేడిని వాడిని టీడీపీయే తట్టుకోవాలి. కానీ ఇంకా అయిదేళ్ళ పాటు ప్రభుత్వం ఉంటుంది. ఈ లోగా ఎన్నో మార్పులు వస్తాయి. %ూశ్రీంశీ =ఘుం% - జగన్ కు అత్యంత సన్నిహితుడు ఎంపీ పదవిపై వైరాగ్యం! కాబట్టి మరేం ఫరవాలేదు అన్నది బీజేపీలో ఏమైనా ఉందేమో కానీ టీడీపీకి మాత్రం అది ప్రాణ సంకటం లాంటి సమస్య. అందుకే కేంద్రంతో ఈ విషయం తేల్చుకోవాల్సిన అవసరం అయితే ఉంది. మరి మెత్తగా చెబితే కేంద్ర పెద్దలు వింటారా అంటే అది కాదు అని తెలిపోతోంది. మరి ఎంతదాకా వెళ్లాలి అంటే మద్దతు ఉప సం హరణ దాకా వెళ్లాల్సిందే అని అంటున్నారు. ఈ విషయంలో ఎగదోస్తోంది వైసీపీయే అని చెప్పాలి. వైసీపీకి చెందిన మాజీ మంత్రి మండలిలో ప్రతిపక్ష నాయకుడు అయిన బొత్స సత్యనారాయణ బీజేపీకి మద్దతు ఇస్తున్న టీడీపీ ఎందుకు డిమాండ్ చేయడం లేదని అంటున్నారు. అంటే మద్దతు ఇవ్వమని టీడీపీ చెప్పాలన్నదే వైసీపీ ఆలోచనా అని కూడా అంటున్నారు. టీడీపీ అధినాయకత్వం అయితే ఏమి ఆలోచిస్తుందో తెలియదు కానీ అంత దాకా వెళ్తేనేటీల్ ప్లాం తప్ప స్ట్ ప్రైవేటీకరణ ఆగదు అని వైసీపీ అంటోంది. మరి వైసీపీ ఇస్తున్న ఈ సలహా టీడీపీ పాటిస్తుందా అంతటి కఠినమైన నిర్ణయాన్ని తీసుకుంటుందా అంటే వెయిట్ అండ్ సీ.

# 2028లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మేమే..

మొదటి పేజి తరువాయి

ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. దానికి ఆయన చెప్పిన కారణాలు తర్కానికి అందేలా ఉన్నాయి. ఈ తొమ్మిది నెలలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంది అని అన్నారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా తాము పనిచేస్తు న్నామని చెప్పారు. ప్రజలకు చేరువగా ప్రభుత్వం ఉందని ఆ విధంగా ప్రజలు కూడా తమను నమ్ముతున్నారు అని ఆయన అంటున్నారు రైతు రుణ మాఫీ హామీని నిలబెట్టుకున్నామని అలాగే తాము అధికారంలోకి వచ్చిన యువతతో పాటు మహిళలకు ఇతర వర్గాలకు న్యాయంచేశామని అన్నారు. అందువల్ల ప్రజలు తమను దీవిస్తారు అని ఆయన అంటున్నారు. ఇక రేవంత్ రెడ్డి ఇక్కడ మరో లాజిక్ పాయింట్ చెప్పారు. 1994 నుంచే తెలంగాణా ప్రజలు ఒక పార్టీని రెండు సార్లు వరసగా ఆదరిస్తున్నారు అని అన్నారు. అలా చూస్తే 2023, 2028 కూడా కాంగ్రెస్ దే విజయం అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ కొత్త పీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ ని బాధ్యతలు అప్పగించిన సందర్భంగా రేవంత్ రెడ్డి ఈ కామెంట్స్ చేశారు. తాను 38 నెలల పాటు పీసీసీ చీఫ్ గా ఉన్నాను అని అన్నారు పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు ప్రజల ఆకాంక్షల మేరకు తాను తన విధులను



నిర్వహించాను అని అన్నారు. ఈ విధంగా కొత్త పీసీసీ చీఫ్ గా పనిచేయాలని అన్నారు. ఇవన్నీ పక్కన పెడితే 1994 నుంచి ఏ పార్టీకి అయినా రెండు సార్లు ప్రజలు అవకాశం ఇస్తున్నారు కాబట్టి మరోసారి చాన్స్ కాంగ్రెస్ దే అని రేవంత్ రెడ్డి అనడం రాజకీయంగా చర్చకు తావిస్తోంది. అదే సమయంలో ఆయన చెప్పినది చూస్తే 1994 , 1999లలో టీడీపీ రెండు సార్లు గెలిచింది. 2004, 2009లలో కాంగ్రెస్ రెండు సార్లు గెలిచింది. 2014, 2018 లలో బీఆర్ఎస్ గెలిచింది. ఇక 2023లో అధికారం చేపట్టినా 2028లోనూ గెలుస్తుంది అని లెక్క చెప్పేశారు. అలాగే సెమీ ఫైనల్స్ గా 2023 ఎన్నికలను ఆయన పేర్కొనడం వెనక అర్థాలు ఉన్నాయని అంటున్నారు. ఆ ఎన్నికలో ఓడినా బీఆర్ఎస్ కి మరో చాన్స్ ఉంది. అదే ఫైనల్ బాటిల్ అన్న మాట. అలా చూస్తే 2028లో బీఆర్ఎస్ ని ఓడిస్తే ఇక కాంగ్రెస్ కి తెలంగాణాలో తిరుగు ఉండదని చెప్పారని అంటున్నారు. బీఆర్ ఎస్ ఆశల మీద ఆలా రేవంత్ రెడ్డి నీళ్ళు చల్లేశారు. ఒక టెర్మ్ కాదు రెండు టెర్ములు అంటున్నారు. ఆ మీదట కూడా మాదే పవర్ అని బిగ్ సౌండ్ చేస్తున్నారు. మరి బీఆర్ఎస్ అయితే సంస్థాగతంగా అన్నీ కూడదీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. మరి నాలుగేళ్లకు పైగా నిండా ఉన్న సమయం బీఆర్ ఎస్ కి రాజకీయంగా కఠిన పరీక్ష అని అంటున్నారు. రేవంత్ రెడ్డి దూకుడు కూడా మామూలుగా లేదు అనే అంటున్నారు. ఆయనకు సన్నిహితుడైన మహేష్ కుమార్ గౌడ్ ని పీసీసీ చీఫ్ గా చేసుకున్నారు. ఈ జోడీ మరోసారి తెలంగాణాలో సక్సెస్ మ్యాజిక్ ని కంగ్రెస్ కి రిపీట్ చేస్తారు అని అంటున్నారు.

## ప్రధాని మోదీని కలవడం
## సంతోషం కలిగించింది: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా హాజరయ్యారు. దీనిపై చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. గుజరాత్ లో ఇవాళ ప్రపంచ పునరుత్పాదక ఇంధన పెట్టుబడిదారుల సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీని కలవడం సంతోషం కలిగించిందని తెలిపారు. ఈ సదస్సుకు హాజరై, ఏపీలో ఉన్న అపారమైన పునరుత్పాదక ఇంధన శక్తిసామర్థ్యాల గురించి వివరించానని వెల్లడించారు. భిన్న రకాల వాతావరణాలను తట్టుకునేలా మన ఇంధన రంగానికి అనుకూల వ్యూహాలను రూపొందించడం అత్యావశ్యకం అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అందుకోసం... శక్తి ఉత్పాదన, ప్రసారం, పంపిణీ, శక్తి వినియోగ విధానంలో ప్రాథమిక మార్పు అవసరం అని పేర్కొన్నారు. ఈ కోణంలోనే, 4వ ప్రపంచ పునరుత్పాదక ఇంధన పెట్టుబడిదారుల సదస్సు ప్రాధాన్యత సంతరించుకుందని వివరించారు. ప్రజా శ్రేయస్సు కోసం సాంకేతికత అంశంలో ఏపీ అగ్రగామిగా ఉందని, ఇప్పుడు ఇంధన రంగం వంతు అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఉచిత ఇసుక సరఫరాపై ఏపీ సర్కార్
## సంచలన నిర్ణయం.. ఖర్చుల భారాన్ని తగ్గించేలా..

మొదటి పేజి తరువాయి

చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉచిత ఇసుక రవాణా ఛార్జీల నియంత్రణపై ప్రభుత్వం కసరత్తు చేసింది. రాష్ట్రం అంతటా ఒకే రకమైన రవాణా ఛార్జీలను వసూలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను స్వల్పంగా తగ్గిస్తూ టారిఫ్ ను ఫిక్ చేస్తూ జీవో విడుదల చేసింది ప్రభుత్వం. ఇసుక రవాణా వాహనాల యజమానులతో సమావేశం అనంతరం రవాణా ఛార్జీల టారిఫ్‌ను ఫిక్స్ చేసింది ప్రభుత్వం. 10 కిలోమీటర్లు వరకు ట్రాక్టర్ కు కిలోమీటర్‌కు టన్‌కి 13.5 రూపాయలు వసూలు చేయాలని సూచించింది. అది 4.5 టన్‌ల వరకు వినాహాయింపు ఇచ్చింది. ఇక ఆరు టైర్ల ట్రక్‌కు కిలోమీటర్‌కి టన్‌కు 10 రూపాయల 70పైసలు 10 టన్‌ల వరకు వసూలు చేయాలని సూచించింది. 10లేదా 12లేదా 14 టైర్ ట్రక్ కు కిలోమీటర్‌కి టన్ కు 9.40 రూపాయలు.. 35 టన్నుల వరకు వసూలు చేయాలని చెప్పింది. అలాగే ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ చేసుకున్నప్పుడే.. ఇంటి వద్దకు డెలివరీ కావాలనుకునే వాళ్లు ఆప్షన్ ఇస్తే, లారీలో ఇసుక సరఫరా చేయనున్నారు. ఇందులో భాగంగా రీచ్‌లు, స్టాక్ పాయింట్ల నుంచి వినియోగదారుల ఇళ్లకు ఇసుక రవాణా చేసేందుకు ఆసక్తి ఉన్న లారీల యజమానులు.. గనులశాఖ వద్ద రిజిస్టర్ చేసుకోవాలని జిల్లాల్లో కలెక్టర్లు ఆదేశించారు. దీంతో అన్ని జిల్లాల్లో కలిపి ఇప్పటికి 3 వేల లారీల యజమానులు తమ వాహనాల వివరాలను నమోదు చేసుకున్నారు. ఇవన్నీ జీపీఎస్ ఉన్నవి కావడంతో.. ఇసుక దారిమళ్లకుండా నిఘా నీడలో సరఫరా జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

## మీవి తిరోగమన నిర్ణయాలు...
## మళ్లీ మొదటికే తీసుకెళుతున్నారు

మొదటి పేజి తరువాయి



ఒదుకని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా మీ 14 ఏళ్ల కాలంలో చేయలేని పనులన్నీ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిందని జగన్ పేర్కొన్నారు. నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ, ఐబీ, టోఫెల్, సబ్జెక్ట్ టీచర్ల కాన్సెప్ట్, 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు, విద్యాకానుక, రోజుకొక మెనూతో గోరుముద్ద... ఇలా వైసీపీ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని వివరించారు. కానీ, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకాలను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారని జగన్ ఆరోపించారు. మీ పార్టీ నేతలకు చెందిన ప్రైవేటు స్కూళ్లు బాగుండాలి, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయిపోవాలి... ఇదేగా మీ ఉద్దేశం! అంటూ విమర్శించారు. నాడు మీరు విపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంను వ్యతిరేకిస్తూ మీరు, ఈనాడు న్యాయస్థానాలకు వెళ్లి అడ్డుకున్న తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదు అని పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లలను, ఆ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులను తక్కువగా చూసే మీ మనస్తత్వాన్ని మార్చుకోండి చంద్రబాబు గారూ అంటూ జగన్ ట్వీట్ చేశారు. పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించే ఆయుధం చదువు మాత్రమే, అందుకే ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేసే పనులను తక్షణమే మానుకోండి... మేం తీసుకువచ్చిన విద్యా సంస్కరణలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లండి... లేకపోతే మీరు చరిత్రహీనులుగా మిగిలిపోతారు అని స్పష్టం చేశారు.

## సీఎం మమతా బెనర్జీ ఆఖరి ప్రయత్నం సఫలం..
### చర్చలకు వైద్యుల అంగీకారం

మొదటి పేజి తరువాయి

నిరసనగా కొన్ని వారాలుగా ఆందోళన చేపడుతున్న వైద్యులు ఎట్టకేలకు సీఎం మమతా బెనర్జీతో చర్చలకు అంగీకరించారు. ఆఖరి ప్రయత్నంగా 5వ సారి విజ్ఞప్తి చేయగా చర్చలకు వెస్ట్ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ సముఖత వ్యక్తం చేసింది. హత్యాచారం కేసులో సీబీఐ తాజా అరెస్టులతో సాక్ష్యాల ట్యాంపరింగ్‌ను ఎత్తిచూపుతోందని, అందుకే చర్చలలో పారదర్శకత అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. ఇవాళ సాయంత్రం 5 గంటలకు సీఎం మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు రావాలంటూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ ఈ-మెయిల్ పంపించారు. దక్షిణ కోల్‌కతాలో కాళీఘాట్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసానికి రావాలని ఆహ్వానించారు. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే వేదిక ఏదైనా అధికారిక లేదా పరిపాలనా ప్రదేశం అయితే బాగుంటుందని వైద్యులు సూచించారు. చర్చలు పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. హత్యాచారం ఘటనలో సాక్షాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారంటూ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్‌పై ఆరోపణలు వస్తుండడం, తాలా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అభిజిత్ మోండల్‌ను కూడా అరెస్టు చేసిన నేపథ్యంలో చర్చలు మరింత పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందని వైద్యులు పేర్కొన్నారు. చర్చలను కెమెరాలతో పూర్తిగా చిత్రీకరించాలని కోరారు. వీడియోగ్రఫీ చేయాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. కాగా చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయాలంటూ అంతకుముందు కోరినప్పటికీ.. ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నందున అది సాధ్యంకాదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో వైద్యులు వెనక్కి తగ్గారు. ఇరు పక్షాలను పూర్తిగా వీడియో రికార్డింగ్ చేస్తే చాలు అని స్పష్టం చేశారు. ఇక సమావేశం ముగిసిన వెంటనే జూనియర్ డాక్టర్లకు ప్రొసీడింగ్‌ల వీడియోను ఇవ్వాలని కోరారు. అయితే సుప్రీంకోర్టు అనుమతి తర్వాతే వీడియోలు అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే హామీ ఇచ్చింది. మరోవైపు అంతేకాదు చర్చలకు వచ్చిన వారందరూ మినిట్స్ బుక్‌లో సంతకాలు చేయాలని కూడా వైద్యులు కోరారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కాగా చర్చలకు అంగీకరించినప్పటికీ చర్చల షెడ్యూల్, ప్రభుత్వం తరపున ఎవరెవరు హాజరవుతారనేది తెలియాల్సి ఉంది.

# విశ్వాసం సన్నగిల్లుతోంది..
# సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ



మొదటి పేజి తరువాయి

బహి రంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్ల లో నెలకొన్న సమస్యలపై లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో రోజురోజుకూ విద్యా వ్యవస్థ పతనం అవుతోందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో విద్యకు కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను నిర్లక్ష్యం చేయకుండా.. బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే రాష్ట్రంలో కేసీఆర్ గురుకులాలను ఏర్పాటు చేశారని అన్నారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు సైతం కేటాయించారని అన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యా వ్యవస్థ పతన అంచులకు చేరుకుందని విమర్శించారు. హాస్టళ్లలో పురుగులు లేని భోజనం లేదు.. పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి లేదని ఎద్దేవా చేశారు. కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలియజేస్తున్నారని చెప్పారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయని తెలిపారు. 'మూతపడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలి. ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించాలి. పాఠశాలల్లో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలి. బ్రేక్ ఫాస్ట్ స్కీంను ప్రారంభించాలి. డ్రాపౌట్స్ తగ్గించేలా చూడాలి. మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి. వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి. విద్యార్థులకు ప్రతి నెల అందాల్సిన రూ.500 పాకెట్ మనీ వెంటనే చెల్లించాలి. యూనిఫార్మ్ అందించాలి. సోలార్ పలకల గీజర్లు ఏర్పాటు చేయాలి. బెడ్ షీట్స్,

## భారత్‌కు బాసటగా బ్రెజిల్!.. సరికొత్త ప్లాన్ ఇదే..



భారతదేశం ఇతర దేశాల నుంచి పెట్రోల్, డీజిల్ దిగుమతులను తగ్గించాలని.. ప్రత్యామ్నాయ వనరులను దేశంలోనే అభివృద్ధి చేసుకోవాలని కేంద్ర మంత్రి 'నితిన్ గడ్కరీ' చెబుతూనే ఉన్నారు. ఇందులో భాగంగానే మనదేశంలో ఇథనాల్ ఉత్పత్తి పెంచడానికి సరైన టెక్నాలజీని సిద్ధం చేస్తున్నారు. దీనికి బ్రెజిల్ కూడా సహకరించనుంది. ఇటీవల బ్రెజిల్‌లోని కుయాబాలో జరిగిన జీ20 వ్యవసాయ మంత్రివర్గ సమావేశంలో ఇథనాల్ ఉత్పత్తికి సంబంధించిన సాంకేతికతను భారతదేశంలో పెంచడానికి బ్రెజిల్ కూడా సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్.. బ్రెజిల్ వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కార్లోస్ ఫవారో ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సమావేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇథనాల్ ఉత్పత్తికి సంబంధించిన విషయాల మీద చర్చలు జరిగాయి. దీనికి సంబంధించిన ఒప్పందం నవంబర్‌లో జరిగే జీ20 నాయకుల సమావేశానికి ముందే ఖరారు అవుతుందని పెకొన్నారు. జూన్ 2024లో జరిగిన ఇంటర్నేషనల్ షుగర్ ఆర్గనైజేషన్ 63వ కౌన్సిల్ సమావేశంలో.. చెరకు సాగు, చక్కెర, ఇథనాల్ ఉత్పత్తుల మెరుగైన వినియోగంలో మరింత స్థిరమైన పద్ధతులను అవలంబించడానికి భారతదేశం సభ్య దేశాల నుంచి సహకారాన్ని కోరింది. ప్రస్తుతం ఇథనాల్ ఉత్పత్తిలో యూఎస్ఏ, బ్రెజిల్ మొదటి, రెండో స్థానాల్లో ఉండగా.. భారత్ మూడో స్థానంలో ఉంది. బిజినెస్ లోన్ కావాలా?.. ముందుగా ఇవి తెలుసుకోండి వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం.. భారతదేశంలో ఇథనాల్ మిశ్రమం శాతం 2019-20లో 5 శాతం నుంచి 2022-23లో 12 శాతానికి పెరిగింది. ఈ సమయంలో ఇథనాల్ ఉత్పత్తి 173 కోట్ల లీటర్ల నుంచి 500 కోట్ల లీటర్ల పెరిగింది. కాగా ఇప్పుడు బ్రెజిల్ సహకారంతో ఇది మరింత ఎక్కువవుతుంది భావిస్తున్నారు

## చంద్రబాబు సర్కార్ పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది




**అమరావతి,:** చంద్రబాబు సర్కార్ పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చురకలు అంటించారు ఏపీ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. ఏపీలో ప్రభుత్వం వచ్చి వంద రోజులు దాటిపోయిందని ప్రజలకు ప్రభుత్వంపై ఫీల్ గుడ్ రాలేదన్నారు. ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుందని.. ఇప్పటి వరకు బడ్జెట్ ప్రవేశపెట్టలేదని ఆగ్రహించారు. ప్రతిదానికీ గత ప్రభుత్వం పై నెపం నెడుతున్నారని ప్రజలు సూపర్ సిక్స్ ఎక్కడ అనే ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు, వృద్ధులకు చెప్పిన పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని నెగెటివ్ ఫీలింగ్ ప్రజల్లో వచ్చేసిందని చురకలు అంటించారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామాల్లో పార్టీల పేరుతో దాడులు చేశారని ఆగ్రహించారు. పోలవరం ఇపుడే నిర్మాణం జరుగుతుందనే భ్రమ కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగు నెలల్లో ఎపి ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలను మా ప్రభుత్వం నీ విమర్శించిన మీడియా ఇప్పుడు రాయడం లేదన్నారు. 2005లో పోలవరం పనులు ప్రారంభం కాగా ఇప్పుడు చంద్రబాబు తానే ప్రారంభించినట్లు ప్రచారం చేస్తున్నారని నిప్పులు చెరిగారు ఏపీ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.

## దమ్ముంటే రాజీవ్ గాంధీ విగ్రహంపై చేయి వేయండి



హైదరాబాద్: తెలంగాణ సచివాలయం ఎదుట దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై అనవసర రాజకీయాలకు తెరలేపొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. రాజీవ్ గాంధీ విగ్రహంపై పిచ్చి ప్రేలాపనలు చెయ్యద్దని మండిపడ్డారు. విగ్రహాన్ని కూల్చుతాం పేల్చుతాం అంటే ఎవరు చూసుకుంటూ కూర్చోరని పేర్కొన్నారు. అధికారం ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉండదని, దమ్ముంటే రాజీవ్ గాంధీ విగ్రహం పై చేయి వేసి చూడాలని సవాల్ విసిరారు. నేటి సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారులను, తెలంగాణ తల్లిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అవమానించదు.. అవమానించలేదని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. తమకు తెలంగాణ తల్లిపై అభిమానం ఉంది కాబట్టే.. సెక్రటేరియట్ లోపల విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. బీఆర్‌కు చేతనైతే తమకంటే మంచి పనులు చేయాలని సూచించారు. 18 సంవత్సరాలకు యువతకు ఓటు హక్కును కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు. కాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై రాజీకాయ రగడ నెలకొంది. విగ్రహావిష్కరణపై కాంగ్రెస్, బీఆర్ మధ్య మాటల యుద్ధం నడుతస్తోంది. సచివాలయం ఎదుట తాము తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని భావించామని, అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏంటని మండిపడుతోంది. అంతేగాక బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని తెలిపింది. బీఆర్ఎస్ ప్రకటనపై కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు. దమ్ముంటే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేసి చూడాలని, ఏం జరుగుతోందో చుద్దాం అంటూ సవాల్ విసురుతున్నారు.

## అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యం



గుజరాత్ : అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యమని ప్రధానమంత్రి మోడీ తెలిపారు. సోమవారం గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. మోడీ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ప్రజలు తమకు మూడోసారి అధికారం అప్పగించారని అన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని సంకల్పం తీసుకున్నామన్నారు. గడిచిన వంద రోజుల్లో గ్రీన్ ఎనర్జీ దిశగా అడుగులు వేశామన్నారు. అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. ఇక్కడి అనేక ఇళ్లు, కార్యాలయాలకు సౌర విద్యుత్ ఏర్పాటు చేశామని మోడి తెలిపారు. అయోధ్యతో పాటు 16 ఇతర ప్రాంతాలను మోడల్ సోలార్ సిటీలుగా అభివఅద్ధి చేసేందుకు కఅషి చేస్తున్నామని ప్రధాని మోడి ప్రకటించారు.

## ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ద్రౌపదిముర్ము

న్యూఢిల్లీ : ఈరోజు మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం. ఈ సందర్భంగా ముస్లింలు ఈరోజును మౌలిద్‌గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా భారతదేశంలోని ముస్లిం సోదర, సోదరమణులకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ సందర్భంగా 'మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉల్-నబీ పండుగ సందర్భంగా నేను దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మహమ్మద్ ప్రవక్త సమానత్వ సమాజానికి ఆయన అద్భుతమైన ఉదాహరణగా నిలిచారు. ఆయన ఓర్పుతో సత్యమార్గాన్ని అనుసరించాలని బోధించాడు. మనమందరం ఆయన బోధనలను జీవితంలో అమలు చేస్తామని, దేశాభివృద్ధికి చురుగ్గా పనిచేస్తామని ప్రతిజ్ఞచేద్దాం' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'ఈద్ ముబారక్! మిలాద్-ఉన్-నబీ సందర్భంగా శుభాకాంక్షలు. సామరస్యం, ఐక్యత ఎల్లప్పుడూ ప్రబలంగా ఉండాలి. మీ చుట్టూ ఆనందం, శ్రేయస్సు ఉండనివ్వండి' అని ప్రధాని మోడీ ఎక్స్ పోస్టులో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. 'అందరికీ ఈద్-మిలాద్-ఉన్-నబీ ముబారక్. ఈ పవిత్రదినం సందర్భంగా మన హృదయాలకు, ఇళ్లకు శాంతి, ఆనందం కరుణ తీసుకురావాలని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరి ఆనందాన్ని, శ్రేయస్సును కోరుకుంటున్నాను' అని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఈ పండుగ సందర్భంగా ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# రాణాల ప్రతాపానికి ప్రతీక



రాజ్ మహల్... తాజ్ మహల్ కాదు, రాజ్ మహలే. రాజస్థాన్‌లో చల్లటి నగరం ఉదయ్‌పూర్‌లో ఉందీ రాజ్‌మహల్. రాజస్థాన్ అనగానే విస్తారమైన ఎడారి, ఇసుక తిన్నెలు, ఎండకు మిలమిల మెరుస్తున్న ఇసుకలో సుదూర ప్రయాణం చేస్తున్న ఒంటె అడుగు జాడలు గుర్తొస్తాయి. దీనికి పూర్తి భిన్నంగా ఉంటుంది ఉదయ్‌పూర్. నగరంలో ఎటు వెళ్లినా ఒక వాటర్ బాడీ కనిపిస్తుంది. కనుచూపు మేరలో ఆరావళి పర్వతాలు పచ్చగా ఉంటాయి. ఆ పచ్చదనానికి దీటుగా నగరంలో కోటలోపల ప్యాలెస్‌ల మీద కూడా చెట్లు ఉంటాయి. వాటిని చెట్లు అనకూడదు, మహావృక్షాలవి. కొండ శిఖరం, వాలును ఆసరాగా చేసుకుని నిర్మించిన ప్యాలెస్‌లో చెట్ల మొదళ్లు మూడో అంతస్థులో ఉంటాయి. రాజ్‌మహల్ పేరుతో నిర్మించినప్పటికీ సిటీప్యాలెస్‌గా వ్యవహారంలోకి వచ్చింది. ఈ ప్యాలెస్ గురించి చెప్పుకునే ముందు పద్మావత్ సినిమాలో చూసిన చిత్తోరగఢ్‌ను గుర్తు చేసుకోవాలి. మహారాణా ఉదయ్ సింగ్ (రాణాప్రతాప్ తండ్రి) పుట్టిన కోట అది. అది అన్యాక్రాంతమైన తర్వాత ఉదయ్‌సింగ్ ఈ నగరాన్ని నిర్మించి ఇక్కడి నుంచే పాలన కొనసాగించాడు. నగరం శత్రుదుర్భేద్యంగా ఉండాలి, అదే సమయంలో నీటికి ఇబ్బంది లేకుండానూ ఉండాలనే ఉద్దేశంతో కొండలు, సరస్సుల మధ్య నిర్మించాడు. అందుకే దీనిని లేక్ సిటీ, కశ్మీర్ ఆఫ్ రాజస్థాన్ అంటారు.

### వంట పాత్రలు... ఇనుప కవచాలు

సిటీ ప్యాలెస్... పిచోలా సరస్సు ఒడ్డున ఉంది. సిటీ ప్యాలెస్ ఎక్స్‌టీరియర్ వ్యూ అది కూడా ఒక వైపు కవర్ చేయాలంటే పిచోలా లేక్‌లో బోట్ షికారు చేయాలి. రాణి వంట గది ప్యాలెస్ లోపల ఉంటుంది. సిసోడియా రాజ వంశీయులు సూర్యుడిని ఆరాధిస్తారు. రోజూ సూర్యుడికి నైవేద్యం పెట్టిన తర్వాత మాత్రమే భోజనం చేస్తారు. ప్యాలెస్‌లోపల అనేక చోట్ల సూర్యుడి లోహపు రూపాలుంటాయి. శీతాకాలంలో మబ్బు పట్టి సూర్యుడు కనిపించని రోజుల్లో లేత కిరణాలు ఆ లోహపు సూర్యుడి ప్రతిమ మీద ప్రతిబింబిస్తాయి. ఆ ప్రతిబింబానికి నమస్కారం చేసి వంటకాలు నివేదన చేస్తారు. సూర్యుడికి నివేదించే వంటలను ప్యాలెస్ లోపలి వంటగదిలో రాణి స్వయంగా చేయడం ఆనవాయితీ. ప్యాలెస్ ద్వారాలు ఆకాశమంత ఎత్తులో ఉన్నాయా అనిపిస్తాయి. తల పైకెత్తి చూడాలి. కొన్ని గదుల్లోకి మాత్రం నడుము వరకు వంగి వెళ్లాలి. శత్రువులు దాడి చేసినప్పుడు రక్షణ కోసం ఆ ఏర్పాటు. కొన్ని గదుల్లో యుద్ధ సామగ్రి ఉంటుంది. మహారాణా ప్రతాప్ భుజాల నుంచి మోకాళ్ల వరకు ధరించిన ఇనుప కవచం మన ఎత్తు ఉంటుంది. దానిని చూస్తూ ఆశ్చర్యపోయే లోపు గైడ్ పక్కనే ఉన్న గుర్రాన్ని చూపిస్తాడు. అది చేతక్ నమూనా. మహారాణా ప్రతాప్ సింగ్ గుర్రం పేరు చేతక్. తెల్లగా ఉంటుంది. ఆ గుర్రం నమూనా తయారు చేసి చేతక్ ధరించిన కవచాన్ని ధరింపచేశారు. రాజు ఒక్క ఉదుటున ఆ గుర్రం మీదకు ఎక్కాలంటే రాజు ఎత్తు ఎంత ఉంటుంది! అనే సందేహాన్ని ఎదురుగా ఉన్న కవచం నివృత్తి చేస్తుంది. ప్యాలెస్‌లో రాణి గది ఎదురుగా శిలరాతి బెంచ్ ఉంటుంది. రాజు మందిరానికి వచ్చినప్పటికి రాణి అలంకరణ పూర్తి కాకపోతే, అలంకరణ పూర్తయ్యే వరకు రాజు ఆ ఆసనం మీద కూర్చుని ఎదురు చేసేవాడని గైడ్ చెప్పినప్పుడు పర్యాటకుల పెదవుల మీద ఓ చిరునవ్వు విరుస్తుంది. ప్యాలెస్ లోపల కొంత భాగంలో రాజకుటుంబం నివసిస్తోంది. కొంత భాగంలోనే పర్యాటకులను అనుమతిస్తారు.

# అమ్మో.. ప్లాస్టిక్ భూతం!

**ప్రపంచాన్ని కమ్మేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి..**

**ఏటా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల విడుదల**

**ఇందులో రీసైక్లింగ్‌కు నోచుకోని 5.21 కోట్ల టన్నులు**

**వీటిలో 18 శాతం భారత్ నుంచే..**

**ఏటా భారత్‌లో 93 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు**

**చైనా కంటే భారత్‌లోనే అత్యధిక ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి**

**లీడ్స్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి**



అమరావతి: భారత్‌ను ప్లాస్టిక్ భూతం భయపెడు తోంది. విచ్చలవిడి వినియోగంతో కాలుష్యం కమ్మేస్తోంది. జనాభాతో పాటు ప్లాస్టిక్ వాడకం పెరుగుతుండటంతో ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఫలితంగా ప్రపంచంలోనే ప్లాస్టిక్ ఉద్గారాలకు భారత్ నిలయంగా మారుతోంది. నేచర్ జర్నల్‌లో ప్రచురించిన లీడ్స్ విశ్వవిద్యాలయ (ఇంగ్లడ్) బృందం అధ్యయనం ప్రకారం సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సౌకర్యాలు లేకపోవడంతో అత్యంత ఎక్కువ ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేస్తున్న దేశాల జాబితాలో చైనాను దాటుకుని భారత్ అగ్రస్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఏటా ఉత్పత్తి అవుతున్నాయి. వీటితో 2 లక్షల ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌ను నింపొచ్చని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. అయితే 5.21 కోట్ల టన్నుల వ్యర్థాలు రీసైక్లింగ్ కాకపోవడంతో ఎక్కువ భాగం పర్యావరణంలోకి ప్రవేశించి కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తున్నట్టు నివేదిక చెబుతోంది. ఇందులో దాదాపు ఐదో వంతు (18 శాతం) భారత్ నుంచే వస్తుండటం గమనార్హం. ఈ క్రమంలోనే చైనాలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా వస్తున్నప్పటికీ అక్కడి రీసైక్లింగ్ వ్యవస్థ ద్వారా వాటిని నియంత్రిస్తున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. దక్షిణాసియా, సబ్-సహారా ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాల్లోనే ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా ఉన్నట్టు పరిశోధకులు గుర్తించారు. భారత్ తర్వాత నైజీరియా, ఇండోనేషియా, చైనా ప్లాస్టిక్ ఉద్గారాల్లో పోటీపడుతున్నాయి. యూకే మాత్రం 4 వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలతో 135వ ర్యాంకు పొందింది.

### ఏటా వివిధ దేశాలు ఉత్పత్తి చేస్తూ నిర్వహణకు నోచుకోని ప్లాస్టిక్ వ్యర్థాలు (లక్షల టన్నుల్లో) ఆరోగ్యానికి ముప్పు

ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాస్టిక్ కాలుష్య కారకాలకు కారణం అవుతోంది. జనాభా పెరుగుదలకు తోడు ఆదాయ వనరులు పెరగడంతో విలాసాల జీవితం దగ్గరవుతోంది. ఫలితంగా ఎక్కువ వ్యర్థాలు బయటకొస్తున్నాయి. దీంతో దేశంలో వ్యర్థాల నిర్వహణను చేపట్టడం సవాల్‌గా మారింది. దేశంలో డంపింగ్ యార్డుల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. ఇక్కడ సగటున ప్రతి వ్యక్తి రోజుకు 0.12 కేజీల వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అయితే, దేశంలో 95 శాతం వ్యర్థాలను సేకరిస్తున్నట్టు చెబుతున్నప్పటికీ.. వీటిలో గ్రామీణ ప్రాంతాలు, విచ్చలవిడిగా తగలబెడుతున్న వ్యర్థాలు, అనధికారికి రీసైక్లింగ్‌లోని వ్యర్థాలను లెక్కించడం లేదని అధ్యయనం పేర్కొనడం గమనార్హం. మరోవైపు ప్లాస్టిక్‌ను బహిరంగంగా కాల్చడం ద్వారా కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత రసాయనాలు విడుదల అవుతున్నాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కేన్సర్ సహా అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది.



### 20 దేశాల నుంచే 69 శాతం వ్యర్థాలు

ప్రపంచంలో 69 శాతం వ్యర్థాలు 20 దేశాల నుంచే వస్తున్నట్టు అధ్యయనం నమోదు చేసింది. ఇందులో 4 తక్కువ ఆదాయ, 9 తక్కువ మధ్య ఆదాయ, 7 ఉన్నత మధ్య ఆదాయ దేశాలున్నాయి. అధికాదాయ దేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి రేటు ఎక్కువగా ఉంది. మరోవైపు ప్రపంచంలో రీసైక్లింగ్ చేయని ప్లాస్టిక్‌లో దాదాపు 43 శాతం చెత్తగా మారి పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది. అయితే.. అత్యంత ప్లాస్టిక్ ఉద్గారాలను విడుదల చేస్తున్న దేశాల్లో చైనా నాలుగో స్థానంలో ఉంటే.. అక్కడ సగటున రోజులో ఒక వ్యక్తి ఉత్పత్తి చేస్తున్న వ్యవర్థాలు తక్కువగా ఉండటంతో 153వ స్థానంలో నిలిచింది. ఈ విషయంలో భారత్ 127వ స్థానంలో ఉంది.

# జగన్ పాలనలో తలసరి ఆదాయం భారీగా పెరుగుదల

- గత ఐదేళ్లలో రూ.88,448 పెరిగిన రాష్ట్ర తలసరి ఆదాయం
- గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పెరుగుదల రూ.60,128 మాత్రమే
- బాబు పాలనలో చివరి ఏడాది రూ.1,54,031గా ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయం..
- జగన్ పాలన(2023-24)లో రూ.2,42,479కి పెరుగుదల
- వైఎస్ జగన్ పాలనలో జాతీయ సగటును మించి పెరుగుదల
- 2023-24 దేశ ఆర్థిక వ్యవస్థ గణాంకాల నివేదికలో ఆర్‌బీఐ వెల్లడి





అమరావతి: కోవిడ్ సంక్షోభం వెంటాడినా.. నవరత్నాల పథకాలతో ప్రజలకు అండగా నిలిచి రాష్ట్ర ఆదాయం పెరగడానికి నాటి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేష కృషి చేసింది. దాని ఫలితంగా ఐదేళ్ల జగన్ పాలనా కాలంలో రాష్ట్ర తలసరి ఆదాయం భారీగా పెరిగింది. ఈ విషయం 2023-24 దేశ ఆర్థిక వ్యవస్థ గణాంకాలతో ఆర్‌బీఐ హ్యాండ్ బుక్‌లో స్పష్టమైంది. శుక్రవారం విడుదలైన ఆ హ్యాండ్ బుక్‌లో గత పది సంవత్సరాల్లో వివిధ రాష్ట్రాల్లో తలసరి ఆదాయం పెరుగుదల వివరాలను ఆర్‌బీఐ వెల్లడించింది. గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలన కన్నా వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలోనే రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువగా పెరిగినట్లు ఆర్‌బీఐ పేర్కొంది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు చంద్రబాబు పాలనలో తలసరి ఆదాయం రూ. 60,128 మాత్రమే పెరిగింది. అదే 2019-20 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు వైఎస్ జగన్ పాలనలో తలసరి ఆదాయం రూ. 88,448 పెరిగిందని ఆర్‌బీఐ గణాంకాలు చెబుతున్నాయి.

### చంద్రబాబు పాలనను తలదన్నేలా

గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలన కాలాన్ని తలదన్నేలా.. వైఎస్ జగన్ పాలన కాలంలో ప్రతి ఏడాది కూడా జాతీయ సగటు తలసరి ఆదాయాన్ని మించి రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుదల నమోదైంది. 2019-20లో దేశ జాతీయ సగటు తలసరి ఆదాయం రూ. 1,52,504 ఉండగా.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అది రూ. 2,14,951కు చేరింది. ఇదే సమయంలో 2019-20లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 1,60,341 ఉండగా 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి అది రూ. 2,42,479కు చేరింది.

### జీవన ప్రమాణాలు పెరిగిన ఫలితంగా..

ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయనడానికి, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందనడానికి తలసరి ఆదాయం కొలమానంగా నిలుస్తుంది. రాష్ట్రం లేదా ప్రాంతం మొత్తం ఆదాయాన్ని అక్కడి జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది. రాష్ట్ర జనాభా ఆర్థిక శ్రేయస్సును తలసరి ఆదాయం సూచిస్తుంది. తలసరి ఆదాయం పెరిగింది అంటే ప్రజలు వస్తువులు, సేవలపై ఖర్చు చేయడానికి ఎక్కువ డబ్బును కలిగి ఉన్నట్లు అర్థం. ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతం అభివృద్ధికి కొలమానం కూడా తలసరి ఆదాయం పెరుగుదలే. కోవిడ్ సమయంలో వ్యవసాయంతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అలాగే వివిధ వర్గాల ఆదాయ మార్గాలను పెంచేందుకు, ఆయా రంగాల్లో ఆర్థిక కార్యకలాపాలు సజావుగా సాగేందుకు తగిన వాతావరణాన్ని కూడా ఆనాటి ప్రభుత్వం కల్పించింది. ప్రజల చేతుల్లోకి డబ్బులు చేరవేస్తేనే ఆర్థిక రంగానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో నవరత్నాల పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదును బదిలీ చేసింది. ఫలితంగా రాష్ట్ర తలసరి ఆదాయంలో భారీగా పెరుగుదల నమోదైంది. అంతే కాకుండా గత ఐదేళ్లలో దేశ జాతీయ సగటు తలసరి ఆదాయాన్ని మించి రాష్ట్ర తలసరి ఆదాయం పెరిగింది. కోవిడ్ లాంటి సంక్షోభాలు లేకపోయినా చంద్రబాబు 2014-15 నుంచి 2018-19 వరకు ఐదేళ్ల పాలనలో రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుదల తక్కువగానే ఉంది.

# కేరళలో మరో నిఫా మరణం




మలప్పురం : కేరళలో మరో నిఫా మరణం నమోదు అయింది. వంతూరులోని తిరువల్లి పంచాయతీలో నిఫా సోకి యువకుడు మృతి చెందాడు. ఈ నేపథ్యంలో పంచాయతీలోని 4, 5, 6, 7 వార్డులు, మంపట్ పంచాయతీలోని 7వ వార్డులను కంటైన్‌మెంట్ జోన్‌లుగా జిల్లా కలెక్టర్ వీఆర్ వినోద్ ప్రకటించారు. ఈ ప్రాంతాలకు ప్రోటోకాల్ ప్రకారం పరిమితులు ఉంటాయని, ఈ వార్డుల్లో నిర్వహించే ప్రవక్త దినోత్సవాన్ని మరో రోజుకు వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేనప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని జిల్లా కలెక్టర్ అభ్యర్థించారు. ఆగస్ట్ 23న బెంగళూరు నుంచి ఇంటికి వచ్చిన యువకుడు.. బెంగళూరులో కాలికి గాయం కావడంతో ఆయుర్వేద చికిత్స కోసం ఇంటికి వచ్చాడు. ఈ సమయంలో అతనికి జ్వరం వచ్చిందని వాండూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. జ్వరం తగ్గకపోవడంతో ఈ నెల 5న పెరింతల్మన్నలోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

## గుజరాత్‌లో 'ఎక్స్‌పో' ప్రారంభం..

# చంద్రబాబుతో ముచ్చటించిన మోడీ!



న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ నుంచి భారత్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో ప్రధాని మోడీ గ్లోబల్ ఎన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్, ఎక్స్‌పో రాష్ట్ర రాజధాని గాంధీనగర్‌లో ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగనుంది. అయితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఈ సదస్సుకు హాజరయ్యారు. అయితే, ఎక్స్ పో ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ..చంద్రబాబు అప్యాయంగా పలకించారు. చంద్రబాబుతో చేయి కలిపి కాసేపు ముచ్చటించారు. వీరి సంభాషణను అక్కడున్న వారంతా ఆసక్తిగా గమనించారు. ఈ వేడుకకు గుజరాత్ సీఎం సహా పలువురు కేంద్రమంత్రులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ఇదిలాఉండగా, ఎన్డీయే కూటమిలో భాగమైన చంద్రబాబుకు కేంద్రం నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రానికి మెజార్టీ సీట్లు తగ్గడంతో చంద్రబాబు సపోర్టుతో మూడోసారి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.

# విశాఖకు మరో వందే భారత్ రైలు

**అమరావతి,:** విశాఖకు మరో వందేభారత్ రైలు అందుబాటులోకి రానుంది. దుర్గ్–విశాఖపట్నం వందేభారత్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇప్పటికే విశాఖపట్నం–సికింద్రాబాద్, భువనేశ్వర్– విశాఖపట్నం, సికింద్రాబాద్– విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది అవుతుంది. రాయ్‌పూర్–విజయనగరం మార్గంలో ఇది మొదటిది. దుర్గ్–విశాఖపట్నం వందే భారత్.. దుర్గ్ నుంచి వారానికి 6 రోజులు 05.45 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు 13.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం–దుర్గ్ వందే భారత్ విశాఖపట్నం నుంచి వారానికి 6 రోజులు 14.50 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు రాత్రి 22.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ నెల 20 నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది. నాగ్‌పూర్–సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ నుంచి ఇవాళ సాయంత్రం 4.15 గంటలకు వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభిస్తారు. నాగ్‌పూర్‌లో బయల్దేరే ఈ రైలు సికింద్రాబాద్ స్టేషన్‌కు రాత్రి 10.45 గంటలకు చేరుకోనుంది. ఈ రైలుకు స్వాగతం పలికేందుకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ స్టేషన్‌లో ఏర్పాట్లు చేస్తోంది. సికింద్రాబాద్–నాగ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది.

## ఏపీ పీసీబీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్య.. ఉత్తర్వులు జారీ!

**అమరావతి,:** ఏపీ కాలుష్య నియంత్రణా మండలి చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్య నియామకం అయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు సీఎస్ నీరబ్ కుమార్ పీసీబీ చైర్మన్ బాధ్యతలు చూస్తున్న విషయం తెలిసిందే. అంతకుముందు మాజీ సీఎస్ సమీర్ శర్మ సైతం పీసీబీ చైర్మన్‌గా పని చేశారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు ఆయన అనుకూలంగా పని చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన పీసీబీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. దీంతో కూటమి ప్రభుత్వంలో సీఎస్‌గా పని చేస్తున్న నీరబ్ కుమార్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం నీరబ్ స్థానంలో ఆ బాధ్యతలను రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్యను ప్రభుత్వం అప్పగించింది. అందుకు సంబంధించి తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా, గత ప్రభుత్వానికి అనుకూలులు అని పేరు తెచ్చుకున్న వారిని చంద్రబాబు ప్రభుత్వం మార్చి వారి స్థానాల్లో వేరే వారికి అవకాశం ఇస్తోంది.

## మున్నేరు వరద బాధితులకు నిత్యవసర సరుకులు

# అందించిన హ్యూమన్ రైట్స్ బృందం...



**వైరా–ప్రభాత సూర్యుడు:** ఇటీవల తుఫాను దాటికి మున్నేరు వరదలతో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు మేము సైతం అంటూ హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం ఖమ్మంలో గల పద్మావతి నగర్ లో వారిని పరామర్శించి నిత్యావసర సరుకులైన బియ్యం, నూనె, ఉల్లిగడ్డలు, బంగాళాదుంపలు, దోసకాయలు, బిస్కెట్ పాకెట్స్ మరియు దుప్పట్లు టవల్స్, చీరెలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ సొసైటీ మరియు బహుజన అభ్యుదయ సేవా సమితి ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా మాకు తోచిన సహాయాన్ని మీకు అందిస్తున్నామని అన్నారు. కష్ట సమయాల్లో ఒకరికొకరు అండగా ఉండి సహాయం చేసుకోవాలని తద్వారా కష్టం లో ఉన్నవారికి మనోధైర్యం కల్పించిన వారిగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, సంస్థ డైరెక్టర్ ఆదూరి మణి,హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేందర్ నాథ్,రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిల్లుముంత వెంకటేశ్వరావు, రాష్ట్ర కోశాధికారి కువ్వారపు విజయరావు, ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు బొల్లెపోగు ప్రేమకుమారి, అభి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి అనుచిత అసభ్య వ్యాఖ్యలు సరికావు



సిద్దిపేట అర్బన్ – ప్రభాత సూర్యుడు: సీఎం రేవంత్ రెడ్డి చేసినటువంటి అసభ్య వాక్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట రూరల్ సిఐ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి, రూరల్ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్ మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావు పైన ఎన్నోసార్లు రాయడానికి వీలు లేనటువంటి భాషలో మాట్లాడారు. కానీ, ఇప్పుడు బాధ్యతాయుతమైన సీఎం హోదాలో ఉండి కూడా అదే భాషను ఉపయోగించడం బాధాకరం... రేవంత్ రెడ్డి ఇలాంటి అసభ్యకరమైన మాటలు పునారావృతం చేస్తే, సాధారణ పౌరులైనటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలం సైతం అటువంటి భాషను ఉపయోగించాల్సి వస్తుందని, ఇప్పటికైనా సిఎం అలాంటి పదజాలాలు మానుకోవాలి. ఆరడుగులు ఉన్న మాజీ మంత్రి హరీష్ రావు ఎత్తు గురించి మూడు అడుగులు ఉన్న రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదమే. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి,యువజన విభాగ నాయకులు గుండెలి రాజమౌళి, పిట్ల రాకేష్, పిట్ల వంశీ, సంపంగి అశోక్, కుంచం రమేష్, రేణిగుంట వెంకటేష్, మా రెడ్డిభరత్, కుంచం రాజు, రేణిగుంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు ....

# ప్రపంచ వచనాలు



'పాప పుణ్యాలనేటటువంటివి/ మీ చేతుల్లో ఉన్నవి/ అయ్యా అంటే స్వర్గం/ ఒరే అంటే నరకం/ కూడల సంగమదేవా!' ఇది బసవన్న చెప్పిన ఎన్నో వచనాల్లో ఒకటి. కన్నడిగుల విశిష్ట సారస్వతం వారి 'వచనాలు'. కన్నడ ఉపనిషత్తులుగా ఇవి కీర్తినొందాయి. వీరశైవ భావధార ఉద్ధృతంగా ప్రవ హించిన పన్నెండో శతాబ్దంలో ఇవి వెలువడ్డాయి. ఈ వచనకారులు ఒక్కరు కాదు, లెక్కకు మిక్కిలి. 'పారేనదికి/ ఒళ్లంతా కాళ్లు/ మండే నిప్పుకి/ ఒళ్లంతా నోళ్లు/ వీచే గాలికి/ ఒళ్లంతా చేతులు/ గుహేశ్వరా/ నీ వాళ్లకి/ ప్రతి అంగం లింగమే' అన్నాడు అల్లమ ప్రభు. ఛందస్సును అనుసరించకుండా, పాండిత్య ప్రకర్ష లేకుండా, సరళంగా, భావ ప్రధానంగా రాసిన ఈ వచనాలు అందులోని పదాల తూగు వల్ల ఒక లయను కలిగివుంటాయి. కొంతమంది శాస్త్రీయ సంగీత గాయకులు వీటిని ఆలపించడం కద్దు. మానవత్వాన్నీ, కాయక ధర్మాన్నీ ఈ వచనాలు చాటిచెప్పాయి. కులాల మధ్య, స్త్రీ పురుషుల మధ్య తేడాలను నిరసించాయి. జంగముడు ఏ కులానికి, ఏ వృత్తికి చెందినవాడైనప్పటికీ శివునిలా పూజనీయుడేబీ సహపంక్తి భోజనాదులకు అర్హుడే. ఈ విశాల దృక్పథంతో చెప్పి నందువల్లే వచనాలు భక్తేతరుల ఆదరణనూ చూరగొన్నాయి. వీరశైవ భక్తులను 'శరణులు' అన్నారు కాబట్టి, వాళ్లు రాసింది 'శరణ సాహిత్యం' అయ్యింది. ఈ సాహిత్యాన్ని మరింతగా ప్రపంచానికి చేరువ చేసే ప్రయత్నాలను బెంగళూరులోని 'బసవ సమితి' చేస్తోంది. 173 మంది వచనకారుల ఎంపిక చేసిన 2,500 వచనాలను వివిధ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో భిన్న భాషల్లోకి అనువదింప జేస్తోంది. ఇప్పటికే అరబ్బీ, పర్షియన్ లాంటి సుమారు 30 జాతీయ, అంతర్జాతీయ భాషల్లోకి అనువాదమైన వీటిని 2025 జనవరి కల్లా స్పానిష్, జర్మన్, జపనీస్, చైనీస్, ఫ్రెంచ్, నేపాలీల్లోకి తెచ్చే ప్రయత్నాల్లో ఉంది. పన్నెండో శతాబ్దంలో కళ్యాణకటకము నేలిన బిజ్జలుని కొలువులో బసవేశ్వరుడు మంత్రిగా పనిచేశాడు. వీరశైవ మతానికి ఎనలేని ప్రాబల్యాన్ని కల్పించాడు. బసవడు ఎంతటి కవియో అంతటి తాత్వికుడు. 'ఉన్నవాళ్లు/ గుళ్ల గోపురాలు కట్టిస్తారు/ లేనివాణ్ణి/ నేనేమి చెయ్యాలి?/ నా కాళ్ళే స్తంభాలు/ కాయమే కోవెల/ శిరసే బంగారు శిఖరం/ కూడల సంగమదేవా! విను/ చెడితే స్థావరం చెడుతుంది గాని/ జంగమం చెక్కుచెదరదు' అన్నాడు. బసవన్న స్థాపించిన ఆధ్యాత్మిక సంఘం 'అనుభవ మంటపం'. దానికి వేదిక ఆయన ఇల్లే. దీనికి అధ్యక్షుడు అల్లమ ప్రభు. అధ్యక్ష సింహాసనం పేరు శూన్య సింహాసనం. అనుభవ మంటపం అనే ఆలోచనే మేధా మథనానికీ, ప్రజాస్వామిక భావమార్పిడికీ ఉత్తేజాన్ని ఇచ్చేది. ఇందులో సుమారు 300 మంది శరణులు పాల్గొనేవారు. వాళ్లలో 'వీరరాగిణి' అక్క మహాదేవి సహా 36 మంది స్త్రీలు ఉండటం విశేషం. వీరిలో రకరకాల వృత్తులవాళ్లు ఉన్నారు. 'కట్టెలమ్ముకొనే మోళిగెయ మారయ్య, చెప్పులు కుట్టే మాదార చెన్నయ్య, తోళ్లు పదునుపెట్టే దోహర కక్కయ్య, బట్టలుతికే మడివాల మాచయ్య, వెదురు బుట్టలల్లే మేదర కేతయ్య, పడవ నడిపే అంబిగర చౌడయ్య...' వీళ్లు 'రామనాథా', 'సకలేశ్వరదేవా', 'అమరగుండ మల్లికార్జునా', 'సిద్ధ మల్లికార్జునా' అంటూ తమ ఇష్టదైవాలను మకుటంగా చేర్చుకొని తమ వచనాలను చెప్పారు. 'పిడకలు ఏరటంలోనే/ అయిపోతోంది బ్రతుకంతా/ ఇక నేను/ అన్నం వండేదెప్పుడు,/ తినేదెప్పుడు? కూడల సంగమదేవా' అన్నాడు బసవన్న. 'సువిశాలమైన కన్నడ సాహిత్య క్షేత్రంలో విహరిస్తుంటే వచనాల దగ్గరకు వచ్చేసరికి మనం ఒక తపోవనంలో అడుగు పెట్టినట్లుగా అనిపిస్తుంది. అక్కడ మనకు తారసపడేవారందరూ రుషులూ, సాధువులే! కల్మషంతో నిండిన మనుషుల అంతరంగాలు శుభ్రపడటానికి వారి బోధలు చాలు అనిపిస్తుంది' అంటారు ఈ వచనాల్లో కొన్నింటిని 'మాటన్నది జ్యోతిర్లింగం'గా పాతికేళ్ల క్రితమే తెలుగులోకి అనువదించిన దీవి సుబ్బారావు. తెలుగులో మొట్టమొదట మల్లికార్జున పండితుడు 'శివతత్వ సారం'లో బసవన్నను స్తుతించాడు. పాల్కురికి సోమనాథుడు ద్విపదల్లో బసవ పురాణము రచించి వీరశైవాన్ని ప్రచారం చేశాడు. ఒక తెలుగు కవి తొలిసారిగా రాసిన స్వతంత్ర పురాణం ఇది. శివభక్తులకు శ్రీశైలం మహోజ్జ్వల సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లింది. బసవన్నకు ముందువాడని చెప్పే దేవర దాసిమయ్య శ్రీశైలం వచ్చి ఆగమాలు, పురాణాలు చదువుకొన్నాడు. అల్లమ ప్రభు శ్రీశైలంలో సమాధి నొందాడు. అక్క మహాదేవి శ్రీశైల కదళీవనంలో కాలం గడిపింది. 'కొండల్లో కాక కంచెల్లో ఆడుతుందా నెమలి? /కొలనుల్లో కాక కాలువల్లో ఈదుతుందా హంస/ ...చెన్నమల్లికార్జునుడు కాక అన్యుల్ని తలుస్తుందా నా మనస్సు?' అంటూ తన జీవితాన్ని ఆ చెన్నమల్లికార్జునుడికే అర్పించుకుంది. 'మిణుగురులు ఎగిరితే/ నా ఆకలిదప్పులు అణగారినాయనుకొంటా/ మబ్బులు కరిగితే/ నా స్నానం కొరకు పంపిన జలమనుకొంటా/ కొండరాయి జారిపడితే/ నా తల్లో తురిమిన పూవనుకొంటా/ నా కంఠం తెగితే/ చెన్నమల్లికార్జునా!/ అది నీకర్పితమనుకొంటా' అని పాడుకుంది. ఆమె తపస్సు చేసిందని చెప్పే 'అక్క మహాదేవి గుహలు' ఏ శ్రీశైల యాత్రికుడికైనా దర్శనీయ స్థలం. 'ఆవగింజంత సుఖానికి/ సాగరమంత సంకటం/ తన్నే కోల్పోయి/ నిధిని సాధించానంటే/ అందమేముంది?/ గుహేశ్వరా' అన్నాడు అల్లమ ప్రభు. భక్తి పరవశంలో రాసినవైనప్పటికీ, అంతకుమించిన తాత్విక చింతననూ, మానవ స్వభావాన్నీ ఈ వచనాలు ఆవిష్కరించాయి. అంతేనా? ప్రతి భాషా మేలిమి సాహిత్యాన్నీ అలా పూనిక వహించి ఎల్లలు దాటించాలన్న ప్రేరణను కూడా ఇస్తున్నాయి.

# 'విమోచనం' అనడానికి బెరుకెందుకు




ఈ 17 సెప్టెంబరును 'ప్రజాపాలన దినోత్సవంగా' నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. 2022 సెప్టెంబరు 17నుండి రెండు సంవత్సరాలు ఆజాదికా అమృతోత్సవాన్ని పురస్కరించుకొని విమోచనదినంగా ఉత్సవాలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. కేంద్ర హోంశాఖామంత్రి సికింద్రాబాదు పరేడు గ్రౌండులో 17 సెప్టెంబర్ విమోచనదినం సందర్భంగా గత సంవత్సరం వరకు అధికారికంగా ఉత్సవాలలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు రెండుసార్లు ఈ రోజును "జాతీయ సమైక్యతా దినంగా" రెండు సంవత్సరాలు నిర్వహించారు. కేంద్ర హోంమంత్రిత్వశాఖ 12.03.2014 నాడు గెజిట్ నోటిఫికేషన్ ఇస్తూ, 17 సెప్టెంబరు నాడు విమోచన ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని ఉత్తర్వులను జారీచేసింది ఇంతవరకు ఈ రోజును విమోచనదినం, విలీనదినం, విద్రోహదినం అని ఉద్యమాల ముందు, ఉత్సవాల ముందు ప్రచారం జరిగేది. కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులలో విమోచన, విలీనం, రెండు పదాలూ ఉన్నాయి. 1999 నుండి జరగని ఉత్సవం చివరికి ఏదో పేరు మీద అధికారికంగా జరుగుతుందని కొంతవరకు ఆనాడు సంతృప్తి పొందారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఈ 17 సెప్టెంబరును "ప్రజాపాలన దినంగా" నిర్వహించాలని ఉత్తర్వులను జారీచేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సికింద్రాబాదు పరేడు మైదానంలో కేంద్ర హోంశాఖామాత్యులు 'విమోచన'మని, మిగతా రాష్ట్రంలో ఇక్కడి ప్రభుత్వం "ప్రజాపాలన" అని ఉత్సవాలను నిర్వహించడం పరస్పర వైరుధ్యంగా ఉంటుంది. రాజ్యాంగబద్ధం కాదు. నిజానికి, ఆ 17 సెప్టెంబర్ నాటికి ప్రజాపాలన లేదు. పోలీసు చర్య తరువాత, హైదరాబాదు సంస్థానం విమోచన పొందింది, భారతదేశంలో విలీనం అయింది. వెంటనే జె.ఎన్ చౌదరి, మిలిటరీ గవర్నర్ అఫ్ హైదరాబాద్ స్టేట్‌కు నియమించబడి 1949 వరకు ఉన్నారు. తరువాత ఎం.కె వెల్లోడిని భారత ప్రభుత్వం సి.ఎంగా నియమించింది. 1952లో బూర్గుల రామకృష్ణారావు ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రి అయినాకనే ప్రజాపాలన మొదలయినట్టు లెక్క. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ 1998 సెప్టెంబర్ 17నాడు విమోచన స్వర్ణోత్సవాన్ని నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎల్.కె ఆద్వానీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేలాదిమంది ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్యన సమరయోధులైన ప్రతి ఒక్కరి దగ్గరికి ఆద్వానీ స్వయంగాపోయి సన్మానం చేసినారు. కీ.శే. వందేమాతరం రామచందర్‌రావు, నిజాం వాహనం పైన బాంబు విసిరిన పవార్ గారితో పాటు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు హాజరైనారు. ప్రస్తుత హోంమంత్రి అమిత్ షా రెండు సంవత్సరాల క్రితం సికింద్రాబాదు పరేడు గ్రౌండులో విమోచన ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడంవల్ల ప్రజల కల నెరవేరింది. మహారాష్ట్రలో 2001లో, కర్ణాటకలో 2009లో 17 సెప్టెంబర్‌ను విమోచనదినంగా ఉత్తర్వులు జారీచేసి ఉత్సవాలను జరుపుతున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఇంకా తెలంగాణాలో విమోచన పదంపై మీమాంస కొనసాగడం విచారకరం. తెలంగాణా విమోచన కోసం హైదరాబాద్ సంస్థానంలోని ప్రతి గ్రామంలో పోరాటాలు జరిగినాయి. అతి సామాన్యులైన స్త్రీ పురుషులు ధృఢచిత్తులై సైనికులుగా పోరాడిన దృశ్యాలు, వారి త్యాగాలు అనన్యసామాన్యం. రాబోయే తరాలకు ఆనాటి అమరవీరుల చరిత్ర ప్రేరణదాయకం. గగుర్పాటు కలిగించే సాహసిక ఘట్టాలు ఎన్నో ఈ ఉద్యమ చరిత్రలో ప్రజ్వలించినాయి. ఈ జ్వాలనే పోలీసు చర్యకు సుగమమైన మార్గాన్ని ఏర్పాటు చేసింది. సమరయోధులు చిరస్మరణీయులు. వారు బలిదానం చేసిన స్థలాలు స్ఫూర్తినిచ్చే స్మృతి చిహ్నాలు. ఆనాడు పోరాటమే జరగకపోతే, హైదరాబాదు సంస్థానం ప్రత్యేక దేశంగా అవతరించిఉంటె, భారతదేశ పటమే ఛిద్రమై ఉండేది. ఇప్పుడు మనం చూస్తున్న "కాలుతున్న పూతోట"లలో భాగమయ్యేది. చరిత్రను స్మరించుకోవడం ఆత్మాభిమానానికి ప్రతీక. భారత ప్రభుత్వ ఉత్తర్వుల తరువాత మహారాష్ట్ర– కర్ణాటక మాదిరిగా అధికారికంగా విమోచన ఉత్సవాలను నిర్వహించి ఈ పోరాట ఘట్టాలను పాఠ్యాంశాలలో చేర్చాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగా వరంగల్ జిల్లా బైరాన్ పల్లిలో, పరకాలలో, వరంగల్ ఖిల్లా తదితర ప్రాంతాల్లో రజాకార్లు మారణహోమాన్ని సృష్టించారు. ఎన్నో గ్రామాలలో హైదరాబాదు సంస్థాన విమోచన కొరకు వేలాదిమంది రక్తతర్పణం చేశారు. అసలు హైదరాబాదు సంస్థానంలో బ్రిటీష్ వారికీ, నిజాంకు మధ్య జరిగిన ఒప్పందానికి వ్యతిరేకంగా 1800 సంవత్సరంలోనే పోరాటం పురుడుపోసుకుంది. ఈ పోరాటమే క్రమంగా స్వాతంత్ర సాధన వరకు కొనసాగింది. కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీ, మాతృభాషా నిషేధం, మత మార్పిడులు, పేదరికంతో విలవిలలాడుతున్న జీవన విధానాలపైన, రాబందుల్లా పీక్కుతింటున్న అరాచక శక్తులమీదా తమదైన పోరాటాన్ని ఎందరో మహనీయులు ఎంచుకున్నారు, ప్రాణత్యాగం చేసినారు. రాంజీ గోండ్ – కొమురం భీం తదితర గోండ్ వీరులు పోరాటం ప్రఖ్యాతిగాంచింది. 1857 జూలై 17న మౌల్వి అల్లాఉద్దిన్, తుర్రేబాజ్ ఖాన్ నాయకత్వంలో 500లకు పైగా ఉన్న "రోహిల్లా" దళం కోటీలో గల బ్రిటీష్ ప్రెసిడెన్సీపై దాడిచేసింది. ఫలితంగా తుర్రేబాజ్ ఖాన్‌ను హతమార్చి శవాన్ని తలక్రిందులుగా వేలాడదీశారు. అల్లాఉద్దిన్ అండమాన్ జైల్లో 1884లో కన్నుమూశాడు. ఇతడే అక్కడి కారాగారంలో శిక్ష అనుభవించిన ఏకైక హైదరాబాదు ఖైదీ. నిద్రాణమైన జనంలో ఉద్వేగాన్ని నింపి ఉరకలెత్తించిన చైతన్యవంతుల పేర్లు ఎన్ని ప్రస్తుతించినా ఇంకా మిగిలిపోతాయి. భారతదేశం శరీరమైతే హైదరాబాదు సంస్థానం ఒక గుండె లాంటిదని అది వేరుగా ఉండిపోకూడదని నినదించిన ఇమ్రోజ్ పత్రికా సంపాదకుడు షోయబుల్లా ఖాన్‌ను రజాకార్లు 22.08.1948న దారుణంగా హత్యచేశారు. ఈ సంఘటన నెహ్రూ ప్రభుత్వాన్ని కదిలించింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా రాస్తే చేతులు నరికేస్తాం అని రజాకర్ల నాయకుడు ఖాసిం రజ్వి రంకెలేసినా షోయబ్ వెనుకడుగు వేయలేదు. మతసామరస్యాన్ని కాపాడడానికి విశ్వప్రయత్నం చేసాడు, ఎత్తిన కలాన్ని దించలేదు. 1931లో కాన్పూర్‌లో గణేష్ శంకర్ విద్యార్థి "ప్రతాప్" అనే పత్రికా సంపాదకున్ని మతవాద శక్తులు ఇలాగే పొట్టన పెట్టుకున్నాయి. సంపాదకులుగా ఉండి మత సామరస్యానికి, దేశ స్వాతంత్రం కోసం చనిపోయిన వారిలో ఒకరు ఉత్తరప్రదేశ్ వారైతే, రెండవవారు మన హైదరాబాదీయుడు. గణేష్ శంకర్ విద్యార్థి పేరిట అనేక పుస్తకాలు ప్రచురించబడ్డాయి. ప్రభుత్వం తరుపున ఆయన పేరిట కాలేజీలు స్మారక కట్టడాలు వెలిసినాయి. మన షోయబుల్లా ఖాన్ పేరు కనీసం మన పిల్లలు చదువుకోవడానికి పాఠ్యాంశాలలోనైనా చోటుకు నోచు కోలేదు. ట్యాంక్‌బండ్‌పైన ఆయన విగ్రహ ప్రతిష్టకు స్థలం దొరుకలేదు. హైదరాబాద్ సంస్థాన విమోచన చరిత్ర స్ఫూర్తికి అనుగుణంగా మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు ఏవిధంగానైతే అధికారికంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నాయో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని, అందరు తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అంకితం కావాలని ఆశిద్దాం.

# చైనాలో దర్శకత్వం.. దుబాయ్‌లో స్క్రీన్‌ప్లే..

# తెలంగాణ నుంచి చేతులు మారుతున్న వందల కోట్లు



### తెలంగాణలో కమీషన్ ఖాతాలు..
### కోట్లల్లో డబ్బులు
### మ్యూల్ ఖాతాల డబ్బంతా క్రిప్టోగా మార్పు
### చైనా, దుబాయ్‌లలో కింగ్‌పిన్‌లు
### చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు

చట్టవిరుద్ధంగా సంపాదిస్తున్న డబ్బును తమ ఖాతాలకు చేరవేసేందుకు సైబర్ మోసగాళ్లు కొత్తమార్గాన్ని ఎంచుకున్నారు. కమీషన్ల ఆశ చూపుతూ మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ ద్వారా కోట్లు దారి మళ్లిస్తున్నారు. ఇందుకు తెలంగాణను కేంద్రంగా ఎంచుకొని ఇక్కడి అమాయకులను ఇరికిస్తున్నారు.

హైదరాబాద్,: తెలంగాణ నుంచి వందల కోట్లు చేతులు మారుతున్నాయి. రాష్ట్రంపై ప్రత్యేక దృష్టిసారించిన సైబర్ నేరగాళ్లు.. మనవాళ్లను నమ్మించి మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ తీయించి.. ప్రతిరోజూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. ఆ కొల్లగొట్టిన డబ్బును ఏకంగా క్రిప్టోలోకి మార్చి.. సైబర్ కింగ్‌పిన్‌లకు పంపుతున్నారు. ఈ తతంగమంతా మొన్నటి వరకు రహస్యంగా జరిగినా.. ఇటీవల సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఈ స్కామ్‌ను బయటపెట్టారు. హైదరాబాద్ కేంద్రంగా కొన్ని అనుమానాస్పద బ్యాంకు ఖాతాల నుంచి భారీగా డబ్బులు విత్ డ్రా అయిన ఘటనలు బ్యాంకు అధికారుల దృష్టికి రావడంతో.. వారు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సమాచారం ఇచ్చారు. కొత్త తరహా మోసాలపై లోతుగా విచారించడంతో చైనా, దుబాయ్‌లో ఉంటున్న కింగ్‌పిన్‌లు ఈ సైబర్ రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్నారు. ఈ స్కామ్‌ను ఎలా చేపట్టాలో చైనా కింగ్‌పిన్‌లు బోధిస్తుండగా దుబాయ్‌లో ఉండే మరికొందరు హైదరాబాద్‌లోని సైబర్ స్లీపర్‌సెల్స్‌తో పక్కాగా అమలయ్యేలా చూస్తున్నారు.

### మనోళ్లు సమిధలా నేరస్తులా

దుబాయ్, చైనా కింగ్‌పిన్‌లు చెప్పిట్టుగా కమీషన్ల కోసం కరెంట్ బ్యాంకు అకౌంట్లు తీయిస్తున్న తెలంగాణకు చెందిన సైబర్ స్లీపర్‌సెల్స్ సమిధలుగానే సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. పేదలను గుర్తించడం, వారి ద్వారా అకౌంట్లు ఓపెన్ చేయించి, కమీషన్లు ఇవ్వడం, ఆ డబ్బును క్రిప్టోగా మార్చడంలోనూ వీళ్లే కీలకంగా ఉండటంతో నేరస్తులుగా కూడా పరిగణిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న ఈ మ్యూల్ అకౌంట్ల వ్యవహారంపై దృషి సారించి, లావాదేవీల వివరాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సైబర్ నేరాల ద్వారా సంపాదించిన రూ.175 కోట్లను హైదరాబాద్‌లోని శంషీర్‌గంజ్ ఎస్‌బీఐ బ్రాంచ్ నుంచి పలు దఫాలుగా విత్‌డ్రా చేసి, క్రిప్టోగా మార్చిన సైబర్ రాకెట్‌లో కీలకమైన కింగ్‌పిన్‌లను అరెస్టు చేసేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నట్టు చెబుతున్నారు.

### అత్యాశతో కోట్లు నష్టం

హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితుడు రూ.8.6 కోట్లు మోసపోయిన ఘటన మరువక ముందే.. ఓ వృద్ధుడి నుంచి ఏకంగా రూ.13.26 కోట్లను కొల్లగొట్టారు. సామాన్యుల నుంచి చిల్లరే వస్తుండటంతో.. కొత్తగా ఆన్‌లైన్ వేదికగా స్టాక్‌లో పెట్టుబడులు పెట్టేవారి ఖాతాల్లో లక్షలు, కోట్ల రూపాయలు ఉండటంతో వారినే లక్ష్యంగా చేసుకుంటున్నారు. చిటాల పేరిట మెసేజ్‌లు పంపి, నకిలీ సైట్‌ల లింకులు పెట్టి ఉన్నది మొత్తం ఊడ్చేస్తున్నారు. పెట్టుబడి పెట్టడానికి ఆకర్షితులైతే ఆపరేటర్లు మొదట్లో డబ్బును మోసపూరిత వ్యక్తి తాలూకు బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారు. ఈ విధంగా నమ్మించి తమ ప్రీమియం, వీఐపీ ఛానెళ్లకు సభ్యత్వాన్ని పొందాలని ఒత్తిడి చేస్తారు. తద్వారా మరిన్ని ఎకువ లాభాలు వస్తాయని హామీ ఇస్తుంటారు.